# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది. 11.08.2020

## 14న భవిష్యత్ కార్యాచరణ
## రచ్చబండ బహిరంగ సభ, చలో ప్రగతిభవన్ విజయవంతం
## వెబినార్లతో ప్రజల్లో అవగాహన

**- వామపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వేదిక**

ఆన్‌లైన్ ద్వారా రచ్చబండ బహిరంగ సభ, 'ముఖ్యమంత్రీ మేలుకో..ప్రజల ఆరోగ్యం కాపాడు.. పేదల బతుకులను రక్షించు' అనే నినాదంతో చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడి, వెబినార్ల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం తదితర కార్యక్రమాలు విజయవంతమయ్యాయని వామపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వేదిక తెలిపింది. భవిష్యత్ కార్యాచరణను ఈ నెల 14వ తేదీన ప్రకటిస్తామని వెల్లడించింది. ఆ వేదిక రాష్ట్ర ముఖ్యనాయకుల సమావేశం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీభవన్‌లో టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ, సీపీఐ(ఎం) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, ఎస్‌యూసీఐ(సి)రాష్ట్ర నాయకులు మురహరి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు హన్మేశ్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్‌రెడ్డి తదితరులు పాల్గని మాట్లాడారు. జులై 27న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆన్‌లైన్ రౌండ్ టేబుల్ సమావేశం, జులై 29 నుంచి ఆగస్టు నాలుగో తేదీ వరకు కోవిడ్-19-వివిధ తరగతులపై ప్రభావం అనే అంశాలపై వరుసగా ఏడు వెబినార్ల ద్వారా ప్రజల్లోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను తీసుకెళ్లామన్నారు. ఆగస్టు రెండో తేదీన రచ్చబండ పేరుతో నిర్వహించిన ఆన్‌లైన్ బహిరంగసభను వేలాది మంది వీక్షించారన్నారు. ఆగస్టు ఏడో తేదీన ముఖ్యమంత్రీ మేలుకో...ప్రజల ఆరోగ్యం కాపాడు... పేదల బతుకులను రక్షించు అన్న పేరుతో ప్రగతిభవన్ ముట్టడి, జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు విజయవంతం అయ్యాయని తెలిపారు.

**బాబూరావు**

**సీపీఐ(ఎం) ఆఫీసు కార్యదర్శి**